ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 14-09-2025 పేజీలు : 10




# నగరాభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి

- నగర మేయర్ గుండు సుధారాణి
- కేరళ అర్బన్ కాంక్లేవ్ 2025 సదస్సులో ప్రసంగించిన మేయర్
- గ్రేటర్ వరంగల్లో వేగవంతమైన స్థిరమైన అభివృద్ధి, సామాజిక పురోగతి కొరకు అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించిన మేయర్

7 లో..



చెంచుపల్లి గ్రామస్తులకు ప్రభుత్వ భూమిలో


# ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తా..

- పేద ప్రజల అభ్యున్నతే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యం..
- చెంచుపల్లిలో రూ 143 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర

ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 13 ఆధునిక యుగంలో అత్యంత దయానికంగా జీవిస్తున్న చెంచుపల్లె గ్రామస్తులకు ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ పథకాలు ప్రతి అరుగుడు దాక తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర చెంచుపల్లెలో చెంచులకు భరోసా కల్పించారు.కొత్తపల్లి గోరి మండలంలోని చెంచుపల్లి గ్రామానికి సౌకర్యం కలిపించే...

9 లో..

# సన్నాల వైపే మొగ్గు



**వరంగల్, సెప్టెంబర్ 13 :** యాసంగి సన్నాల ధాన్యం బోనస్ డబ్బులు ఇంకా జమ కాలేదు. అయినా ఖరీఫ్ సీజన్‌లో రైతులు సన్నరకాల సాగుకు మొగ్గు చూపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఖరీఫ్ పంటల సాగులో వరినాట్లు ముగిసాయి. జిల్లాలో 1.84లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఇందులో జిల్లావ్యాప్తంగా 12వేల ఎకరాల్లో సన్నరకం ధాన్యం సాగు చేశారు. 9 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాలుకు రూ 500 బోనస్ అందిస్తుండటంతో రైతులు సన్నాల సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. యాసంగిలో విక్రయించిన సన్న రకం ధాన్యానికి రావాల్సిన బోనస్ పెండింగ్ ఉన్నప్పటికీ జిల్లా రైతులు సన్న రకాల సాగు వైపు ఆసక్తి చూపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో యాసంగి సీజన్లో 244 కొనుగోలు కేంద్రాల ద్వారా 44767 మంది రైతుల నుంచి రూ 627.50 కోట్ల విలువైన 2.70లక్షల మెట్రిక్ ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో దొడ్డు రకం ధాన్యం 2.61 లక్షల మెట్రిక్ టన్నులు, సన్నరకం 9254 మెట్రిక్ ధాన్యాన్ని కొనుగోలు చేశారు. సన్నరకం దాన్యంలో ఐకేపీ ద్వారా 7561 మెట్రిక్ టన్నులు, సింగిల్ విండోల ద్వారా 1588 మెట్రిక్ టన్నులు, మెప్మా ద్వారా 104 మెట్రిక్ ధాన్యాన్ని కొనుగోలు చేశారు. 1255 మంది రైతులు సన్నరకం బోనస్‌కు అర్హులుగా ఉన్నారు. ఇందుకు సంబంధించి బోనస్ బకాయిలు రూ 4.38 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. వానాకాలం సీజన్ సాగు పనులు పూర్తి అయినా సన్న రకం బోనస్ విడుదల కాకపోవడంతో రైతులకు పెట్టుబడికి ఉపయోగకరంగా లేకుండా పోయింది.

# బిఆర్ఎస్ నాయకులు చేసిన ధర్నా రైతులు చేసిన ధర్నా అని చెప్పడం సిగ్గుచేటు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి

**రాయపర్తి సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి.**
దేశంలోనే అతిపెద్ద సమస్య యూరియా సమస్య ఇది అన్ని రాష్ట్రలలో ఉంది దీనిపై రాజకీయాలు వద్దు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ధర్నా రాస్తారోకో కార్యక్రమాన్ని రైతన్నల ధర్నా అని చెప్పుకోవడం సరైన పద్ధతి కాదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొనీ మాట్లాడుతూ పాకిస్తాన్ తో ఆపరేషన్ సింధూర్ యుద్ధం వల్లనే చైనా నుండి రావలసిన యూరియా రాష్ట్రానికి రాలేదు. దీంతో కొంత కృత్రిమ కొరత ఏర్పడుతుందని గతంలో ఎన్నోసార్లు పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు వీడియో ప్రకటనలు చేశారని గుర్తు చేశారు. కనీస అవగాహన లేక, రాజకీయ లబ్ధి కోసం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రైతులతో ధర్నాలు రాస్తా రోకో లు చేయడం విడ్డూరంగా ఉన్నది అన్నారు.బి ఆర్ ఎస్ నాయకుల చేసిన ధర్నా రైతు ధర్నా అని చెప్పడం సిగ్గుచేటు అని స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు సాధించాలని కుట్రతో ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలను తప్పుదోవ



పట్టించే ప్రయత్నం చేయవద్దని ఆయన అన్నారు.యూరియా పంపిణీ పై ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్న దయాకర్ రావు స్థానిక సంస్థల్లో పట్టు సాధించడం కోసమే డ్రామాలు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సురేందర్రావు, ఎండి నయీమ్, ఎస్సీ సెల్ నాయకులు చిర్ర మల్లయ్య, వివిధ గ్రామాల చెందిన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# రాయపర్తి మండల కేంద్రంలో చేసిన ధర్నా రైతులు చేసిన ధర్నా కాదు, బిఆర్ఎస్ నాయకులు చేసిన ధర్నా

### టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి**
పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశశ్విని ఝాన్సీ రేడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు . సందర్భంగా మాజీ టి పి సీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై నిర్వహించిన ధర్నా రాస్తారోకో కార్యక్రమం రైతులు చేసింది కాదని ఇది బి ఆర్ ఎస్ నాయకులు చేసిన ధర్నా అని అన్నారు.కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వలనే యూరియా కొరత ఏర్పడుతునాదని తెలిపారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి రాజకీయ ఉనికి కాపాడుకోవడం కోసమే రైతులపై కపట ప్రేమ నటిస్తున్నాడని అన్నారు. తెలంగాణలో రైతుల ఆర్థిక అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది. రైతులకు యూరియా అందించడానికి ప్రభుత్వం%ఁ%ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్ని విధాలుగా కృషి చేస్తున్నారు అన్నారు. రైతులకు కేంద్రం యూరియా సరఫరా చేయకుండా మొండివైఖరి ప్రదర్శిస్తుందని,యూరియా కొరతపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న దొంగ నిరాహార దీక్షలను ఎండగడుతూ..కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు,పార్టీ శ్రేణులు నిర్వహించిన మీడియా సమావేశం లో పలువురు మాట్లాడారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, టిపిసి తిమ్మాజీ కార్యదర్శి జిల్లా సుధీర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆకుల సురేందర్రావు, మాజీ ఏం సి వైస్ చైర్మన్ నయీమ్, చెవ్వు కాశీనాధము, చిర్ర మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర బిజెపి సర్కార్ వైఫల్యమై అనీ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రేడ్డి అన్నారు,కేంద్రం ఇతర దేశాల నుండి యూరియా దిగుమతి చేసుకోలేకపో యారని,అందువల్లే దేశవ్యాప్తంగా యూరియా కొరత ఏర్పడింది అన్నారు,రైతుల సంక్షేమం పైన మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని,ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు నియోజకవర్గంలో అధికారులను అప్రమత్తం చేశారని, బీఆర్ఎస్ పార్టీ నాయకులే ధర్నాకు పిలుపునిచ్చి రైతుల ధర్నాగా చిత్రీకరిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి,ఉనికి చాటుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని హితువు పలికారు,రైతులు బీఆర్ఎస్ కపట మాటలు నమ్మవద్దని,రైతులందరికీ సకాలంలో యూరియా అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, పథకాలు దేశానికే ఆదర్శమని, రైతుల ఆర్థిక అభివృద్ధియే ద్వేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు వల్లపు కుమారస్వామి,మండల సీనియర్ నాయకులు మచ్చ నీలయ్య,రాష్ట్ర ఎస్సీ సెల్కో కన్వీనర్ కందికట్ల రాజయ్య,మండల ముఖ్య నాయకుడు ఉళ్లేగుల నర్సయ్య,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, మైలారం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి,మండల ముఖ్య నాయకులు కాంచనపల్లి వనజారాణి,చెవ్వు కాశీనాథం,మల్యాల నరసింహా మూర్తి, దేదావత్ రామా నాయక్,భూక్యా పరమేష్,గుగులోతు యాకుబ్,మునవత్ రవి,పట్టణ యూత్ అధ్యక్షుడు పీరని ప్రవీణ్,నగేష్,చేగుండా ప్రభాకర్,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కస్తూర్బా పాఠశాలకు కుట్టు మిషన్ల బహుకరణ

**పర్వతగిరి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)**



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయానికి రెండు కుట్టు మిషన్ల ను రోటరీ క్లబ్ వరంగల్ వారు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా అధ్యక్షతనా ప్రారంభోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కె. శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతోపాటు ఇతర నైపుణ్యాలను కూడా నేర్చుకోవాలని అన్నారు. రోటరీ క్లబ్ సెక్రటరీ జి ఎల్లరాజు పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ లు మాట్లాడుతూ విద్యార్థినిలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అన్నారు. ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ జీవితంలో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా రోటరీ క్లబ్ వరంగల్ వారికి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సీ సీ ఒ గారె జయరాజ్, కేజీబీవీ సీ ఆర్ టి లు సరోజ, సునీత,శోభారాణి, శిరీష, విజయభారతి, స్వప్న, దివ్య, పాఠశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ కల్పిస్తున్న వసతి, సౌకర్యాల పట్ల తల్లిదండ్రుల సంతృప్తి

**- విద్యార్థుల చదువుల పై తల్లి తండ్రులు శ్రద్ధ వహించాలి**

**- ఎస్సీ బాయ్స్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవికుమార్**

**పర్వతగిరి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)**



విద్యార్థుల చదువులపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని పర్వతగిరి ఎస్సీ బాయ్స్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవికుమార్ అన్నారు. శనివారం రోజు హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని క్రమం తప్పకుండా తల్లి తండ్రుల సమావేశానికి హాజరు కావాలని అన్నారు. హాస్టల్ ట్యూటర్ జయరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నత స్థాయిలో స్థిరపడాలని, ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలని అన్నారు. ట్యూటర్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని అన్నారు. ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవికుమార్ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులకు హాస్టల్ నుండి కల్పిస్తున్న వసతి, సౌకర్యాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్సీ హాస్టల్ విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో హిందీ దివస్ కార్యక్రమం



రాయపర్తి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో హిందీ దివస్ను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎస్. సరిత మాట్లాడుతూ – "హిందీ మన జాతీయ భాష. దేశంలోని అన్ని భాషల మధ్య హిందీకి ప్రత్యేక స్థానం ఉంది. విద్యార్థులు హిందీని నేర్చుకొని జాతీయ ఐక్యతకు తోడ్పడాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హిందీ కవితలు, కథలు, నృత్యాలు, పాటలు, నినాదాలతో పాల్గొన్నారు. హిందీ భాష ప్రాధాన్యతను వివరించే ప్రసంగాలు కూడా చేశారు. హిందీ ఉపాధ్యాయురాలు శ్రీమతి వి. సరితతో పాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అప్పుడు మాట్లాడని వాళ్ళు... ఇప్పుడు ఆగం ఆగం ఎందుకు అవుతున్నారు

## వర్ధన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు



**వర్ధన్నపేట. సెప్టెంబర్13. (ప్రజాజ్యోతి)**
వర్ధన్నపేటలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఎద్దు సత్యం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అబ్బిడి రాజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, నరుకుడు వెంకటయ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పోషాల వెంకన్న గౌడ్ జిల్లా సీనియర్ నాయకులు మాట్లాడుతూ, "గతంలో రైతులు ఎదుర్కొన్న ఎరువుల కొరతపై అప్పుడు మాట్లాడని వాళ్ళు, ఇప్పుడు ప్రభుత్వంపై నిందలు వేస్తూ ఆందోళన చెందుతున్నారు. ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్య." అని ఆరోపించారు. ఒకప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి రైతులకు 100% ఉచితంగా ఎరువులు యూరియాతో సహా ఇస్తామని హామీ ఇచ్చి, ఆ తర్వాత వాటి కొరత ఏర్పడి రైతులు క్యూ లైన్లలో నిలబడి ప్రాణాలు కోల్పోయినా ఫామ్ హౌస్‌లో విశ్రాంతి తీసుకున్నారని నాయకులు విమర్శించారు. నాలుగు సంవత్సరాల క్రితం కూడా ఎరువుల కొరత ఏర్పడి, రైతులు ధర్నాలు చేసి పోలీసు కేసుల్లో ఇరుక్కున్నప్పుడు, అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి కేంద్రంపైనా, విదేశీ ఎరువులపైనా నెపం నెట్టారని అన్నారు. ఆ సమయంలోని కొరతతో పోలిస్తే ఇప్పుడు పరిస్థితి మెరుగ్గా ఉందని, అయినా కూడా అధికారంలో లేనందువల్ల కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని నాయకులు దుయ్యబట్టారు. ప్రస్తుత ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, గతంలో జరిగిన తప్పిదాలను గుర్తుపెట్టుకోవాలని నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎద్దు సత్యం, అబ్బిడి రాజిరెడ్డి, నరుకుడు వెంకటయ్య, పోషాల వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

# ఈనెల 15న వెంకటాపూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నా

## ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి, వెంకటాపూర్ మండల ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగ



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ఈనెల 15న వెంకటాపూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా ముట్టడి కార్యక్రమాన్ని వికలాంగులు చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ములుగు జిల్లా ఇంచార్జి చాతాళ్ళ రమేష్ మాదిగ,ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి, వెంకటాపూర్ మండల ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగలు పిలుపునిచ్చారు. శనివారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత 22 నెలలుగా పెన్షన్ల పెంపు కోసం ఎదురు చూస్తున్న వికలాంగులు,వృద్ధులు, వితంతువులు ఇతర పెన్షన్ దారులకు మొండి చెయ్యి చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. 2023 ఎన్నికల సందర్భంగా పెన్షన్ దారుల ఓట్లను దండుకోవాలనే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే వికలాంగులకు రూ. 6000/- వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్ రూ. 4000/- పెంచుతామని హామీ ఇచ్చారు.రేవంత్ రెడ్డిని నమ్మి ఓట్లేసిన పెన్షన్ దారులను ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్న తరువాత నేటికి పెన్షన్లు పెంచకుండా మోసంచేశారని అన్నారు.భూస్వాములకు రైతుబంధు,రైతు రుణమాఫీ చేస్తున్న రేవంత్ ప్రభుత్వం అత్యంత పేదలు,ఏఆధారం లేని వారైనా వికలాంగులు వృద్ధులు వితంతువుల పెన్షన్ ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని రేవంత్ రెడ్డి అసమర్థ ముఖ్యమంత్రిగా మిగిలి పోయే ప్రమాదముందని అన్నారు. ఇప్పటికే మంద కృష్ణ మాదిగ పలుసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా కూడా చలనం లేదని అన్నారు. అందుకే ఇక ప్రత్యక్ష పోరాటంలోకి పెన్షన్ దారులు వచ్చారని అన్నారు. ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి,వెంకటాపూర్ మండల ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల15న తెలంగాణరాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో తహశీల్దార్ కార్యాయాల ముట్టడి చేపడతామని అన్నారు. అలాగే ఈనెల 20న అన్ని గ్రామ పంచాయితీల వద్ద మహాదీక్షలు చేపడతామని అన్నారు. ఈ కార్యాచరణను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు పెంచాలని,అలాగే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (సెప్టెంబర్ 13)**
మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఆవరణలో సమగ్ర శిక్ష ఉద్యోగులు సీఎం మాట ఇచ్చిన రోజు ను పురస్కరించుకొని శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సీఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని పలు నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ 13న హనుమకొండలోని ఏకశిలా పార్కు వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నా శిబిరానికి వచ్చిన నేటి సీఎం, నాటి పీసీసీ అధ్యక్ష హోదాలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరించి రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. నాడు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో పర్మనెంట్ చేస్తానని చెప్పి రెండు సంవత్సరాలు కావస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. విద్యాశాఖ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సేవలను సీఎం గుర్తించి ఇచ్చిన హామీలు అమలు చేసి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేసి భవిష్యత్ లో హామీలను గుర్తింపు చేసే రోజు కాకుండా హామీల అమలు దినోత్సవాలు జరుపుకునేవి ధంగా డిమాండ్స్ నెరవేర్చి అందరిని రెగ్యులర్ చేయాలన్నారు. అప్పటివరకు పే స్కేల్ వెంటనే అమలుచేస్తూ మిగతా డిమాండ్స్ అయిన ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, హెల్త్ కార్డ్స్, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వేణు, మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు, వసంత, అనిల్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంను కలిసిన ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట/ప్రజాజ్యోతి**



హైదరాబాదులో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ని కలిసి నేడు పలు అభివృద్ధి పనులు మంజూరు చేయాలని కోరిన నర్సం పేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట బస్టాండ్ లో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సమర్పించినట్లు అదే విధంగా నెక్కొండ బస్టాండ్ ఆవరణంలో సీసీ ప్లాట్‌ఫార్మ్ నిర్మించాలని కోరినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు, పర్వతగిరి మాజీ జెడ్పీటీసీ సింగ్ లాల్ ఉన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 13 :** శనివారం రోజున భూపాలపల్లి పట్టణంలోమన క్రైస్తవుడు భూపాలపల్లి మొట్టమొదటి వైద్య సేవలు అందించిన టువంటి, డాక్టర్ జోసెఫ్ స్టెల్లా దేవునియందు నిద్రించినారు. విషయం తెలవగానే జయ శంకర్ భూపాలపల్లి జిల్లా క్రైస్తవ హక్కుల రక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు కప్పల రాజేష్ మరియు వారి సభ్యులు వారి సగృహానికి చేరుకుని మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# స్వామి వారిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్



**కాళేశ్వరం, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి**
మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అధికారులు వారిని ఆలయంలోకి మర్యాదపూర్వక స్వాగతం పలికి ఆహ్వానించారు. ఆలయంలో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేకం శుభానంద దేవి ఆలయంలో పూజలు అర్చనలు చేశారు. అనంతరం ఆలయ కార్యనిర్వాహక అధికారి మహేష్ స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు మహాశీర్వాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ సెప్టెంబర్ 18 వరకు పొడగింపు : ఎంఈఓ జానకి

**తరిగొప్పుల సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):**
ఓపెన్ స్కూల్ పదవ తరగతి మరియు ఇంటర్ అడ్మిషన్ తేదీ పొడగింపు చదువు మధ్యలో మానేసిన వాళ్లు మళ్లీ చదువుకోవడానికి పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పూర్తి కానటువంటి వాళ్ళు పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్లో అడ్మిషన్ తీసుకునుటకు రాష్ట్ర ప్రభుత్వము ఈనెల 18వ తేదీ వరకు ఎటువంటి అపరాధము రుసువు లేకుండా అడ్మిషన్ తీసుకోవడానికి మరో అవకాశాన్ని ఇవ్వడం అయినది కావున పదవ తరగతి మరియు ఇంటర్ ప్రవేశాలను వినియోగించుకోవాలని మండల విద్యాశాఖ అధికారిని నెల్లుట్ల జానకి గారు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు జడ్పిహెచ్ఎస్ బాలికలు తరిగొప్పుల లో ఓపెన్ స్కూల్ ఇన్చార్జి బానోత్ వసంత్ కుమార్ సెల్ నెంబర్ 9989733085 గారిని సంప్రదించి అడ్మిషన్ పొందగలరు.

# బస్టాండ్ అభివృద్ధికి రవాణా శాఖ మంత్రికి మెమోరాండం

**నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవ**



నెక్కొండ సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి)
నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీలో ఉన్న బస్టాండ్ అభివృద్ధిపై నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా, ఆయన శుక్రవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా నెక్కొండ బస్టాండ్‌లో ఉన్న సమస్యలను ఆయన మంత్రికి వివరించారు. బస్టాండ్ శిథిలావస్థకు చేరడం, ప్రయాణీకులకు కనీస సౌకర్యాలు లేకపోవడం, శానిటేషన్ సమస్యలు వంటివి మాధవరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యల పరిష్కారానికి, బస్టాండ్ ఆధునీకరణకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంత్రికి ఒక మెమోరాండం అందజేశారు. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే బస్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కృషికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, పర్వతగిరి మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దొంతి మాధవరెడ్డి చేస్తున్న ఈ కృషిపై నెక్కొండ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే బస్టాండ్ కొత్త రూపు సంతరించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రవాణా సౌకర్యం మెరుగు

**- చిట్యాల మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే జీఎస్సార్ ..**

**నాపాక దేవాలయ అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపనలు.**



చిట్యాల( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 13
రవాణా సౌకర్యాలను బలోపేతం చేసేందుకు అంతర్గత రహదారుల పనులు వేగవంతం చేస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. సుమారు రూ.903 లక్షల వ్యయంతో వివిధ గ్రామాల్లో గ్రావెల్ రోడ్లు,బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా ఒడితల గ్రామంలో ఒడితల నుండి మొరంచవాగు వరకు రూ.50 లక్షలు మరియు ఆర్ అండ్ బీ రోడ్డు ఒడితల నుండి బద్దిపోచమ్మ ఆలయం వరకు రూ.50 లక్షలతో రోడ్డు,జడల్ పేట నుండి పాశిగడ్డతండా వరకు రూ.162 లక్షల రోడ్డు, రామచంద్రాపూర్ గ్రామం నుండి శాంతినగర్ వరకు రూ.30 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, పంచాయతీ రాజ్ రోడ్డు గుంటూరుపల్లి నుండి చిట్యాల రోడ్డు వరకు రూ.144 లక్షలు రోడ్డు,చింతకుంటరా మయ్యపల్లి గ్రామం నుండి శాంతినగర్ వరకు రూ.100 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అలాగే నాపాక దేవాలయం నుండి మామిడితోట వరకు రూ.40 లక్షలు, ఎస్సీ కాలనీ నుండి మొరంచ బ్రిడ్జి వరకు రూ.20 లక్షలు, చెంచుకాలనీ నుండి పాశిగడ్డ తండా వరకు రూ.207 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, నాపాక సర్వతోభద్ర ఆలయంలో ఎమ్మెల్యే మొక్క నాటి నీరు పోశారు. అనంతరం రూ.100 లక్షలతో ఆలయంలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు చేసిన ధర్నా రైతులు చేసిన ధర్నా అని చెప్పడం సిగ్గుచేటు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి**




రాయపర్తి సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి
దేశంలోనే అతిపెద్ద సమస్య యూరియా సమస్య ఇది అన్ని రాష్ట్రలలో ఉంది దీనిపై రాజకీయాలు వద్దు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ధర్నా రాస్తారోకో కార్యక్రమాన్ని రైతన్నల ధర్నా అని చెప్పుకోవడం సరైన పద్ధతి కాదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొనీ మాట్లాడుతూ పాకిస్తాన్ తో ఆపరేషన్ సింధూర్ యుద్ధం వల్లనే చైనా నుండి రావలసిన యూరియా రాష్ట్రానికి రాలేదు. దీంతో కొంత కృత్రిమ కొరత ఏర్పడుతుందని గతంలో ఎన్నోసార్లు పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు వీడియో ప్రకటనలు చేశారని గుర్తు చేశారు. కనీస అవగాహన లేక, రాజకీయ లబ్ది కోసం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రైతులతో ధర్నాలు రాస్తా రోకో లు చేయడం విడ్డూరంగా ఉన్నది అన్నారు. బి ఆర్ ఎస్ నాయకుల చేసిన ధర్నా రైతు ధర్నా అని చెప్పడం సిగ్గుచేటు అని స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు సాధించాలని కుట్రతో ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయవద్దని ఆయన అన్నారు.యూరియా పంపిణీ పై ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్న దయాకర్ రావు స్థానిక సంస్థల్లో పట్టు సాధించడం కోసమే డ్రామాలు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సురేందర్రావు, ఎండి నయీమ్, ఎస్సీ సెల్ నాయకులు చిర్ర మల్లయ్య, వివిధ గ్రామాల చెందిన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# తరిగొప్పులలో సేవాలాల్ సేన ఆవిర్భావ దశాబ్ది కరపత్ర ఆవిష్కరణ



తరిగొప్పుల సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి:
సేవాలాల్ సేన తరిగొప్పుల మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 14న జరగబోయే ఆవిర్భావ దశాబ్ది దినోత్సవం సందర్భంగా ఈరోజు ఘనంగా కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బంజారా సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి హాజరై దశాబ్ది ఉత్సవాల ప్రత్యేకతను వివరించారు. అలాగే, మాజీ ఎం పి టి సి జుమ్లాల్ నాయక్, రైతుసేన జిల్లా అధ్యక్షులు రాజు, స్థానిక నాయకులు, యువజన ప్రతినిధులు, సేవాలాల్ సేన కార్యకర్తలు పాల్గొన్నారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ, బంజారా జాతి ఐక్యత, సేవాలాల్ మహారాజ్ బాటలో నడిచే సమాజ అభివృద్ధి లక్ష్యంగా తీసుకోవాలని సూచించారు. రాబోయే వేడుకలో సాంస్కృతిక కార్యక్రమాలు, జాతి గౌరవానికి దోహదపడే నిర్ణయాలు తీసుకుంటామని తెలియజేశారు.

# నెక్కొండను మున్సిపాలిటీగా చేయాలని ప్రభుత్వ సలహాదారుకు వినతి



నెక్కొండ సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)
నెక్కొండను మున్సిపాలిటీగా మార్చాలంటూ టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కోరారు. ఇందుకు సంబంధించి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్‌లతో కలిసి హైదరాబాద్‌లో ఆయనకు ఒక మెమోరాండం సమర్పించారు. మహబూబాబాద్ జిల్లాలోని నెక్కొండ ప్రాంతం జనాభా, విస్తీర్ణం దృష్ట్యా మున్సిపాలిటీ హోదాకు అన్ని విధాలుగా అర్హత కలిగి ఉందని రంజిత్ రెడ్డి తన వినతిపత్రంలో పేర్కొన్నారు. మున్సిపాలిటీగా మారితే పట్టణ అభివృద్ధికి మరిన్ని నిధులు అందుబాటులోకి వస్తాయని, మౌలిక సదుపాయాలు మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని వివరించారు. ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన నరేందర్ రెడ్డి, నెక్కొండను మున్సిపాలిటీగా మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి స్వయంగా ముందుండి నిర్వహించారు. ఈ భేటీలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌లు లావుడ్యా తిరుమల్, ఆవుల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ అంశం నెక్కొండ ప్రాంత ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

# చిన్న నాటి స్నేహితురాలికి ఆర్థిక సహాయం

రాయపర్తి సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి
వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోనితిరుమలయపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో ఆకస్మాత్తుగా బల్ల భిక్షపతి మృతి చెందగా ఆయన చిన్న కూతురు సృజన ను శుక్రవారం రాత్రి పరామర్శించిన ఎస్ .ఎస్. సి 2011- 12 బ్యాచ్ స్నేహితులు 11,500 రూపాయలు ఆర్థిక సహాయం అందచేసి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో దొంతరబోయిన శ్రీలత, గోగుల మౌనిక, ముద్రబోయిన లావణ్య, జ్యోతి, దొంతరబోయిన రఘు, అనిల్, తాళ్ళపల్లి నవీన్, భాషబోయిన చంద్రశేఖర్, ముత్యాల ప్రశాంత్, పులి రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం దిక్సూచి

# ఉన్నతమైన కేరీర్‌కి ఒక మార్గదర్శి

**ప్రాథమిక స్థాయి నుండి ఇంటర్ వరకు ప్రతీ పాఠశాల్లో**

**ప్రతీ రోజూ 30 నిముషాలు దిక్సూచి పిరియడ్**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** విద్య అంటే కేవలం పాఠ్యాంశాల బోధన ఒక్కటే కాదని మారుతున్న కాలానికి అనుగుణంగా భవిష్యత్తులో విద్యార్థుల కెరీర్ కి అవసరమయ్యే వివిధ అంశాల్లో పాఠశాల స్థాయి నుండే అవగాహన కల్పిస్తేనే అది సమగ్రమైన విద్య అవుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు దిక్సూచి అనే కార్యాచరణ ను రూపొందించి విద్యార్థులకు అవసరమయ్యే వివిధ ప్రాధాన్యాత అంశాల్లో ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారన్నారు. ప్రాథమిక స్థాయి నుండి ఇంటర్ వరకు విద్యార్థులకు, ప్రతీ రోజు ఒక్కో టాపిక్ పైన అరగంట సేపు ఈ దిక్సూచి పిరియడ్ లో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగహన కల్పిస్తున్నారన్నారు. దిక్సూచిలో పొందుపరిచిన అంశాల వివరాలు కలెక్టర్ మాటల్లోనే:విద్యార్థులకు భవిష్యత్తు లో ఉపయోగపడే నైపుణ్యాలను చిన్నప్పటి నుంచే పరిచయం చేస్తేనే అది నిజమైన విద్య అవుతుంది అందుకే "దిక్సూచి" కార్యక్రమాన్ని రూపొందించి...దీని ద్వారా విద్యార్థుల కెరీర్ కి అవసరమైన అనేక రంగాలపై అవగాహన కల్పిస్తున్నాం విద్యా మరియు జ్ఞాన నైపుణ్యాలు లో భాగంగా : చదవడం, రాయడం, కమ్యూనికేషన్, అంకెల అవగాహన, తార్కిక ఆలోచన, మాట్లాడే ఇంగ్లీష్, సాధారణ జ్ఞానం, శాస్త్రీయ ఆలోచన, ప్రయోగాలు, సృజనాత్మక ఆవిష్కరణలు. వ్యక్తిగత అభివృద్ధి నైపుణ్యాలు (పిడిఎస్): స్వీయ అవగాహన, క్రమశిక్షణ, బాధ్యత, భావోద్వేగ నియంత్రణ, సమయపాలన, లక్ష్య నిర్ధారణ, ప్రేరణ, సరైన నిర్ణయాలు తీసుకోవడం.



**పౌర మరియు నైతిక నైపుణ్యాలు (సీఈఎస్) :**
నిజాయితీ, నైతిక విలువలు, వైవిధ్యం గౌరవించడం, పర్యావరణ పరిరక్షణ, సమాజ సేవ, మానవహక్కుల అవగాహన, డిజిటల్ భద్రత.

**సామాజిక నైపుణ్యాలు (ఎస్ఎస్) :**
సరైన కమ్యూనికేషన్, శ్రద్ధగా వినడం, జట్టు కృషి, నాయకత్వం, ప్రజా ప్రసంగం, సహకారం.

**కెరీర్ మరియు వృత్తి నైపుణ్యాలు (సిపిఎస్):**
సమస్యల పరిష్కారం, ప్రాజెక్ట్ నిర్వహణ, వ్యాపార చైతన్యం, డబ్బు వినియోగం, పొదుపు.

**శారీరక ఆరోగ్య నైపుణ్యాలు (పి డబ్ల్యు ఎస్):**
వ్యాయామం, క్రీడలు, ఆరోగ్య సంరక్షణ, సరైన ఆహారం, పరిశుభ్రత, యోగా, ధ్యానం, ప్రథమ చికిత్స.

**సృజనాత్మకత మరియు ఆవిష్కరణలు (సీఐఎస్):**
కళలు, సంగీతం, నాటకం, కథ చెప్పడం, సృజనాత్మక రచన, కొత్త ఆలోచనలు, మీడియా %డ% కంటెంట్ సృష్టి.

**సాంకేతిక మరియు ఆధునిక నైపుణ్యాలు (టీటీఎస్):**
కంప్యూటర్, కోడింగ్, డేటా విశ్లేషణ, కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్, సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత మొదలగు అంశాల పైన ఉపాధ్యాయులు విద్యార్థులకు మెలుకువలు నేర్పిస్తున్నారన్నారు దిక్సూచి కోసం ప్రత్యేకంగా ఆన్లైన్ వేదిక ను కూడా రూపొందించామని... దాన్ని ఉపయోగించుకొని విద్యార్థులు 8 అంశాల పైన వివరనాత్మక పరిజ్ఞానాన్ని( వీడియో, ఆడియో, పిడిఎఫ్ )పెంపొందించుకోవచ్చన్నారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం దిక్సూచి లాంటి ఒక మార్గదర్శకాన్ని రూపొందించి ప్రతిరోజు దానికోసం ప్రత్యేకంగా ఒక పిరియడ్ని కేటాయించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగుపడేలా కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## పద్మశాలి ప్రతిభ పురస్కార్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**- పోపా జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్ పిలుపు**




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పద్మశాలి ప్రతిభ పురస్కారాలను ఈ నెల 28న ప్రదానం చేస్తున్నట్లు పోపా జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, పద్మశాలి ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆడెపు శ్యామ్ లకు శనివారం ఆహ్వానన్ని అందించి,అనంతరం శివనగర్ లో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కన్వినర్ గోషికొండ సుధాకర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో పద్మశాలి విద్యార్థులు, ఎస్ఎస్సి, ఇంటర్, జెఈఈ, నీట్ లలో ప్రతిభ కనబరిచిన వాళ్ళు ఈ నెల 20 వరకు దరఖాస్తులను రాధిక థియేటర్ దగ్గర గల ప్రతిభ గ్రాఫిక్స్ మరియు హన్మకొండ చౌరస్తా వద్ద గల ప్రగతి గ్రాఫిక్స్ లలో సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్, ప్రతిభ అవార్డ్ కో కన్వీనర్స్ ధర్మపురి రాజగోవిందు, బైరి శ్యాంసుందర్, దిడ్డి అనిల్, మాటేటి సంతోష్, వట్నాల సత్యనారాయణ, ఆడెపు శ్యామ్ (వందన స్కూల్ ), కోడం శ్రీధర్, బత్తుల సత్యం, అశోక్, గుండేటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యదర్శుల నియామకం



**మహాముత్తారం,సెప్టెంబర్ 13. ప్రజాజ్యోతి** జిల్లా అధ్యక్షులు సంజీవ్ రెడ్డి మరియు మంథని నియోజకవర్గం ఇంచార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మహాముత్తారం బీజేపీ మండల కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగిందని మండల అధ్యక్షుడు పూర్ణ చందర్ తెలిపారు.బీజేపీ మండల కార్యదర్శులుగా ఐత అనిల్ రెడ్డి బానోత్ సిల్వ రాజ్ దాసరి కిషోర్ కల్వచర్ల నరేష్ ను మరియు మండల కోశాధికారి అజ్మీరా నితిన్ నాయక్ లను ఎన్నుకున్నారు.

## సేవా పక్షం విజయవంతం చేయాలి

**బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం**

**జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ కార్యదర్శి చౌదరిపల్లి సతీష్**



**లింగాల గణపురం, సెప్టెంబర్, 13 (ప్రజా జ్యోతి)** మండలంలోని దీప్తి ఫంక్షన్ హాల్లో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం మండలాధ్యక్షుడు కొండబోయిన సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నరేంద్ర మోడీ జన్మదినం నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు జరిగే సేవ కార్యక్రమంలో మండలం లోని అన్ని గ్రామలలో సేవ కార్యక్రమాలు నిర్వహించాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ని మరింత బలోపేతం చేసి జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబెర్ లను గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ సూచిచడం జరిగింది కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి , సేవా పక్షం ఇంచార్జి కాదుగాయ రమేష్, బీజేవైఎం నాయకులు విజయ్ , బాల్నే శ్రీనివాస్, రాంకోటి, రవిరాజా, మండలం ప్రధాన కార్యదర్శి కొమ్మరాజుల సందీప్, ఎదునూరు నాగరాజు, యూవ మోర్చా అధ్యక్షులు సందీప్, మధుసూదన్, కార్తీక్, మచ్చగిరి, విజయ్, ఆంజనేయులు, సాగర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## భాజపా ఆధ్వర్యంలో పక్షం రోజులు ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

**రాష్ట నాయకులు లేగా రామ్మోహన్ రెడ్డి**

**పాలకుర్తి సెప్టెంబర్ 13/ ప్రజాజ్యోతి** తెలంగాణ విమోచన దినోత్సవం,దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 17 న భాజపా పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించాలని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ అధ్యక్షులు మారం రవికుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం తెలంగాణ విమోచన దినోత్సవం తో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా పక్షం రోజులు ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో నియోజక వర్గ కన్వినర్ పూసల శ్రీమాన్,జిల్లా నాయకులు కడుదుల నిరంజన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు,సొసైటీ డైరక్టర్ ఈర్ల రాజు, కాసోజు సమ్మయ్య చారి, పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్,మచ్చ సునీల్,బోనగిరి శ్రీనివాస్, వేమునూరి శ్రీనివాస్, కేరళ కర్ణాకర్,చీకుడుఅశోక్,ఉపేందర్ చారీ,కాగు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్

**- నాలుగు బెంచీలు ఏర్పాటు - మొత్తం 1409 పెండింగ్ కేసులకు పరిష్కారం**

**ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ వివి సూర్య చంద్రకళ**







**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,ములుగు - చైర్మన్ ఎస్ వివి సూర్య చంద్రకళ జాతీయ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల అనుసారం శనివారం జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ వివి సూర్య చంద్రకళ మాట్లాడుతూ..రాజీ మార్గమే రాజ మార్గమని,ఈ జాతీయ లోక్ అదాలత్ లో కక్షి దారులు తమ కేసులను రాజీ కుదుర్చుకొని,ప్రశాంత మైన జీవనాన్ని గడపాలని తెలిపారు.

అలాగే లోక్ అదాలత్ లో తమకేసులను రాజీ చేసుకుంటే అప్పీల్ ఉండదని ఇదే అంతిమ తీర్పు అని అన్నారు.ఈ సందర్భంగా కక్షిదారులకు 150 పులిహోర పాకెట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ లోక్ అదాలత్ లో నాలుగు బెంచీలను ఏర్పాటు చేసి మొత్తం 1409 పెండింగ్ కేసులను పరిష్కరించారు.ఇందులో ఎంవిఓపి కేసులు(8), ఇందులో కాంపన్సేషన్ రూ.33,35,000/- కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు(423 ),అలాగే ప్రీ లిటిగేషన్ కేసులు (900), బ్యాంకు కేసులు,సైబర్ క్రైమ్ కేసులు(31) బ్యాంకు రికవరీ(రూ.10,81,141/-) కేసులు పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కమ్ సీనియర్ సివిల్ జడ్జి టి.కన్నయ్యలాల్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి జి. జ్యోష్ణ,అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ డి.మధులిక,కె. పావని,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్,న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సిహెచ్ వేణుగోపాలచారి జనరల్ సెక్రటరీ రంగోజు భిక్షపతి,ఏజిపి బాలుగు చంద్రయ్య,న్యాయవాదులు వై.నర్సిరెడ్డి,మేకల మహేందర్,కె. సునీల్ కుమార్,బి.స్వామిదాస్, బల్ల ప్రతాప్,మేకల అశోక్, ఆర్.రాజ్ కుమార్,మేకల మానస,విజయ్ కుమార్, వెంకటేష్,అర్.సూర్యం,ఎస్సై ములుగు వెంకటేశ్వరరావు, పోలీస్ అధికారులు,కోర్ట్ కానిస్టేబుల్స్ కోర్ట్ సిబ్బంది వివిధ బ్యాంకు మేనేజర్స్ కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాశిబుగ్గ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు శంకుస్థాపన



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి):** నగరంలోని కాశీబుగ్గలో నూతన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి మంత్రి కొండా సురేఖ శనివారం శంకుస్థాపన చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రైవేటు అద్దె భవనంలో ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. సొంత భవనం లేకపోవడం మూలంగా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం కొత్త ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం కాశీబుగ్గలో నిర్మాణం చేయడానికి తెలంగాణ ప్రభుత్వ దేవాదాయ మరియు అటవీ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ శిలాఫలకం వేయడం జరిగింది. ఈ భవన నిర్మాణం పూర్తి అయితే ప్రజలకు అన్ని వసతులతో ఆరోగ్య సేవలు అందించడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపినారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, స్థానిక కార్పొరేటర్ ఓని భాస్కర్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ కిరణ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను ఎవరు అంతమొందించలేరు

**- సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి**



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 13( ప్రజాజ్యోతి)** కమ్యూనిస్టులను కేంద్రం అంతమొందించాలని చూస్తుందని, ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను ఎవరు చంపలేరని సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి ఉద్ఘాటించారు. శనివారం తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా రఘునాథపల్లి మండలంలోని గబ్బెట గ్రామంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గంగసాని గోపాల్ రెడ్డి,గంగసాని సత్యపాల్ రెడ్డి స్తూపానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ.ఆనాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిది అన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను ఆదివాసీలను ఎన్కౌంటర్ల పేరుతో అంతమొందిస్తూ అక్కడ ఉన్న ఖనిజ సంపాదను అంతా కార్పొరేట్ దిగ్గజాలైన అంబానీ ఆధానీలకు దోచి పెట్టాలని చూస్తుందని అయన తెలియ జేసారు.ప్రజా సమస్యలపై పోరాటం చేసే కమ్యూనిస్టులను ఎవరు అంతమొందించలేరని అయన పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రవంలో సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకు రాలు పాతూరి సుగుణమ్మ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు సోమయ్య, సోమయ్య, యాకూబ్,మల్లేష్, ప్రశాంత్,సిపిఐ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం, గ్రామ కార్యదర్శి గుండ్ల మురళి, చిట్టెలు ఉప్పలయ్య,జనిగల అంజయ్య,మండల నాయకులు దామెర అబ్బయ్య,నాల్కపల్లి దయాకర్, పసుల డానియల్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షుల నియమాకం



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (సెప్టెంబర్ 13)** బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడుగా కళాశ చిరంజీవి, ఉపాధ్యక్షుడిగా మురహరి మనోజ్ ను నియమించినట్లు బిఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం భిక్షపతి గౌడ్ తెలిపారు. మండల నిర్మాణంలో భాగంగా చురుకైన వారిని వివిధ పదవుల్లో నియమిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా నూతన మండల అధ్యక్ష,ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మండల నియామకానికి సహకరించిన అసెంబ్లీ, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.అందరిని కలుపుకొని ఆరెస్పి బాటలో అడుగులేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

## వైన్స్ షాప్ లను తనిఖీ చేసిన ఎక్సైజ్ ఎస్ ఐ పద్మ

**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :**



కొడకండ్ల మండలంలో శనివారం వైన్స్ షాప్ లను ఎక్సైజ్ ఎస్ఐ పద్మ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా విలేకరులు వివరణ కోరగా వైన్స్ షాపులను సాధారణ తనిఖీలలో బాగంలో తనిఖీలు చేయడం జరిగిందని, రికార్డుల పరిశీలన, స్టాక్ నిల్వ, గతంలో అమ్మిన సరుకు వివరాలు చేకరించామని, ఆమె తెలిపారు. స్థానిక వైన్స్ షాప్ ల ముందు ఉన్న మందు ప్రియులు, వైన్స్ షాప్ లో లైట్ బీర్లు ఇవ్వడం లేరని, ఐబీ వైన్ ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. రికార్డుల ప్రకారం సక్రమంగా ఉన్నాయని, అభ్యంతరాలను పై అధికారుల దృష్టికీ తీసుకువెలుతానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీద కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి):**



సనాతన హిందూ సేవా సమితి బాధ్యులు ఓ నిరుపేద కుటుంబానికి చేయూత అందించారు. నగరంలోని ఖిలా వరంగల్ జంక్షన్ సమీపంలో విద్యా నగర్ కాలనీ కి చెందిన మామిడాల మాధవి చిన్న వయసు లోనే భర్తతో విడాకులు అయి ఆరోగ్య సమస్యలు మరియు ఆర్థికంగా ఇబ్బందుల్లో జీవనం సాగిస్తుంది. విషయం తెలుసుకున్న సనాతన హిందూ సేవా సమితి సభ్యులు శనివారం మాధవి కుటుంబానికి రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందజేశారు. తమ సమితి నుండి 111వ సేవా కార్యక్రమం అని ఈ సందర్భంగా బాధ్యులు తెలిపారు. కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సలహాదారు ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు బదుగు రాము, వల్లాల రాకేష్, గట్టు సునీల్, గంగిడి ధర్మారెడ్డి, దిడ్డి మోహన్, మేరుగు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గుడుంబా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన కొత్తపల్లి గోరి పోలీసులు

**ప్రజాజ్యోతి ఉమ్మడి రేగొండ సెప్టెంబర్ 13**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండలంలోని బండి పై తరలిస్తున్న 20 లీటర్ల నాటు సారాను ఎస్ఐ సాకపురం దివ్య పట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన మాలోతు నరహన్ తన బండి పై తరలిస్తున్న 20 లీటర్ల గుడుంబాను తనిఖీలలో భాగంగా ఎస్సై శనివారం రోజు పట్టుకొని,సదరు వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేస్తున్నట్టు ఎస్సై దివ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నగరాభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి

- నగర మేయర్ గుండు సుధారాణి
- కేరళ అర్బన్ కాంక్లేవ్ 2025 సదస్సులో ప్రసంగించిన మేయర్
- గ్రేటర్ వరంగల్లో వేగవంతమైన స్థిరమైన అభివృద్ధి, సామాజిక పురోగతి కొరకు అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించిన మేయర్




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** వరంగల్ నగరాభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. కేరళ ప్రభుత్వం తొలి సారిగా కేరళ అర్బన్ కాంక్లేవ్-2025 పేరుతో నిర్వహిస్తున్న మేయర్ ల ఫోరం సదస్సులో కేరళ మున్సిపల్ శాఖ మంత్రి/కేరళ అర్బన్ ఎన్ క్లైవ్-2025 చైర్మెన్ రాజేష్, కొచ్చి మేయర్ అనిల్ కుమార్, కొలంబియా, సౌత్ ఆఫ్రికా, ఆఫ్రికా, బ్రెజిల్, మాల్దీవ్స్ వివిధ రాష్ట్రాల నుండి హాజరైన మేయర్ ల సదస్సులో నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొని రెండవ రోజు (శనివారం) గ్రేటర్ వరంగల్ నగరంలో వేగవంతమైన పట్టణీకరణ సమష్టి స్థిరమైన అభివృద్ధి, సామాజిక పురోగతి కొరకు అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణా రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరమైన వరంగల్ నగరంపై ప్రత్యేక దృష్టి సారించి వరంగల్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని, అందులో భాగంగా వరంగల్ మాస్టర్ ప్లాన్ ను ఆమోదించారని అన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యు జి డి ఏర్పాటుకు ఇప్పటికే రూ 4170 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. వరంగల్ లో విమానాశ్రయం ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు తీసుకొంటున్నారని అన్నారు. వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, హుజురాబాద్ వద్ద రూ.150 కోట్ల వ్యయంతో 25 ఎకరాల స్థలంలో 6 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ప్లాంట్ను నెలకొల్పుటకు చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ లో భాగంగా నగరంలో ఏర్పాటుచేసిన ఎఫ్ ఎస్ టి పి లు, ఎస్టీపీలు, బయో మైనింగ్ తో పాటు బయో కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటు విండ్రో కంపోస్టు యూనిట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా నగరంలోని రెండు కూరగాయల మార్కెట్ లలో అక్కడి కూరగాయల వ్యర్థాలతో బయో గ్యాస్ ప్లాంట్ ల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వరంగల్ నగర ప్రాంతాల్లో వరదల నియంత్రణ, భూగర్భజలాల రీఛార్జ్ మరియు పర్యావరణ పరిరక్షణకు, పర్యాటకులను ఆకర్షించే విధంగా స్పాంజ్ పార్కుల ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిడబ్ల్యుఎంసీ లోని (ఇన్టిగ్రేటెడ్ కమాండ్ %c% కంట్రోల్ సెంటర్) ద్వారా పారిశుధ్యం, వాతావరణ మానిటరింగ్ వాయువు, శబ్దం, వర్షపాతం, ఉష్ణోగ్రత వంటి వాతావరణ సంబంధిత డేటా సేకరణతో పాటు డిజిటల్ మునిసిపల్ సేవల మెరుగుదల, అత్యవసర స్పందన, విపత్తుల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ వంటి సేవలు అందిస్తున్నామని అన్నారు. బల్దియా తరపున ప్రాపర్టీ టాక్స్ వసూళ్లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ అనుమతులు సులభతరం చేయడానికి నూతనంగా తీసుకువచ్చిన బిల్డ్ నౌ లో ఏఐ టెక్నాలజీ వినియోగిస్తూ అధునాతన సాంకేతికతను తీసుకురావడం జరిగిందని, కార్పొరేషన్ స్వయం సమృద్ధి సాధించడానికి ల్యాండ్ లేఔట్స్ ద్వారా ఓపెన్ స్పేసెస్ లలో పార్కులను అభివృద్ధి చేయడం జరుగుతుందని, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్(పిపిపి)విధానంలో అభివృద్ధి పనులు సచేపడుతూ కేటాయించి ఆర్థిక వనరులను పెంపొందించుకోవడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నగరానికి మంజూరు చేసిన స్టాంపు డ్యూటీ నిధులను నగర అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందని అన్నారు. కార్పొరేషన్ స్వయం సమృద్ధిని సాధించడానికి చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా ప్రజల నుండి పన్నులను వసూలు చేయడం భువన్ యాప్ ద్వారా ప్రాపర్టీని అస్సెస్ చేయడం, మై జిడబ్ల్యు ఎంసీ ఆప్ ద్వారా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం జరుగుతున్నదని అన్నారు. జిడబ్ల్యుఎంసీ బడ్జెట్ లో ప్రతీ ఏటా 10శాతం గ్రీనరీ అభివృద్ధికి నిధులు కేటాయించి పర్యావరణ పరిరక్షణకు పచ్చదనం పెంచుతున్నట్లు తెలిపారు. జీడబ్ల్యుఎంసి ఆస్తి పన్ను చెల్లింపుల కోసం డిజిటల్ బార్కోడ్లను (క్యూ ఆర్ కోడ్లు) ఉపయోగించే విధానాన్ని రాష్ట్రంలోనే తొలి సారిగా ప్రవేశపెట్టి పన్ను చెల్లింపుదారులు మొబైల్ యాప్లు/ ఆన్లైన్ పోర్టల్ల ద్వారా తక్షణమే చెల్లించడానికి అసెస్మెంట్ నోటీసులపై కోడ్ను స్కాన్ చేయడం ద్వారా చెల్లించే వెసులుబాటు కల్పించినట్లు మేయర్ తెలిపారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల నుండి పలు నగరాల మేయర్లు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో సేవా కార్యక్రమాలు విజయవంతం చేయాలి



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)** రఘునాథపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన సేవా పక్షం మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌద రమేష్ హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోదీ జన్మదినం మరియు గాంధీ జయంతిల సందర్భంగా సెప్టెంబర్ 17 తారీకు నుండి అక్టోబర్ 2వ తేది వరకు మండల, బూత్ స్థాయిలో జరగబోయే సేవా కార్యక్రమాల్లో అందరూ పాల్గొని ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, వార్డు మెంబర్,ఎంపిటిసి,జడ్పిటిసి అన్ని స్థానాలలో పార్టీ తరపున అభ్యర్థులను నిలిపి అధిక స్థానాలు బిజెపి కైవసం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి మండల సేవా పక్షం ముఖ్యఅతిథి జనగామ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బాల్నే శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలోని అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు కావటి ముత్యాలు, జిల్లా కార్యదర్శులు వల్లాల వెంకటేష్, చౌదరపల్లి సతీష్, కేశపురం రవి, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రామకోటి నాయక్, సోషల్ మీడియా ఇన్చార్జి కడుగాయ రమేష్, సీనియర్ నాయకులు ప్రభాకర్,వల్లాల ఉపేందర శ్రీకాంత్,మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రంజిత్ యాదవ్, ఉపాధ్యక్షులు గాదె ఉపేందర్ , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కీర్తి వెంకటేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు బోల్ల రాజ్ కుమార్, చేవ్వ రాజు, భూక్యా ప్రవీణ్, జిల్లా నాయకులు మండల నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రక్త పరీక్షలు నిర్వహించడానికి వచ్చిన వైద్యులను అడ్డుకున్న లక్ష్మీ తండా జై భీమ్ సంఘం



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)** టిబిఎన్ఆర్ కేస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్ర పిలుపు మేరకు ఈరోజు జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం లక్ష్మీ తండ గ్రామం లో ఉచిత పరీక్షలు నిర్వహించడానికి, ఆ గ్రామానికి డాక్టర్లు వచ్చినారు ప్రతి కార్మికునికి లేబర్ కార్డు ఉన్నవాళ్లకు పరీక్ష చేస్తామని ఫోన్ చేసి మూడుబాటిల రక్తం తీసుకొని 50 రకాల పరీక్షలు చేస్తామని ఆ కార్మికులను రమ్మని అనగా గ్రామ కమిటీ అడ్డుకున్నారు. పరీక్షల పేరు మీద వెల్ఫేర్ బోర్డు నుండి 1000 కోట్ల రూపాయలు కుంభకోణం చేస్తున్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పరీక్షలు ఆపకపోతే మంత్రుల దిష్టిబొమ్మలు కాలు పెడతాం ఒక కార్మికునికి పరీక్ష చేస్తే బోర్డు నుండి 3500 నుండి 4000 రూపాయలు తీసుకుంటున్నారు. ఉచిత పరీక్ష లాభమని కార్మిక శాఖ మంత్రి కి వినతిపత్రం ఇచ్చినం లేబర్ కమిషనర్ఇచ్చిన అసిస్టెంట్ కమిషనర్ కి ఇచ్చిన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోయినాం ఇన్ని చేసినా పరీక్షలు ఆపకపోతే ఏ ఊర్లోకి వచ్చిన కార్మికులు తిరగబడి పరీక్షలు చేయకుండా ఆపుతాం, ఒక కార్మికుల దగ్గర మూడు బాటిల్ రక్తం తీస్తున్నారు రక్తం అమ్ముకుంటున్న కేంద్ర రాష్ట్ర గవర్నమెంట్ తక్షణమే పరీక్షలు ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మికులు ఆందోళన చేస్తావని డిమాండ్ చేస్తున్నాం ఈరోజు కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య కొమురయ్య మాట్లాడుతూ పరీక్షలు చేస్తున్న డాక్టర్లను వాపస్ పంపడం జరిగింది. లక్ష్మీ తండ జై భీమ్ సంఘం గ్రామ ప్రధాన కార్యదర్శి భానో త్ మహేందర్, కార్యదర్శి బానోతు లింగం, కోశాధికారి ధరవత్ మహేందర్,గ్రామ గౌరవ అధ్యక్షులు బానోతు కాలు రామ్ నాయక్గౌరవ అధ్యక్షులు బదావత్ మోహన్ మరియు ఇతరతర గ్రామంలో ఉన్న కార్మికులకు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖను కలిసిన నాగమయ్య గుడి నూతన ట్రస్టీ సభ్యులు



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి):** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ మరియు అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్రావులను శనివారం నగరంలోని ఉర్సు శ్రీ నాగేశ్వరస్వామి స్వామి (నాగమయ్య) దేవస్థానం నూతనంగా ఎంపికైన ట్రస్టీ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నాగేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధికి నిధులు కేటాయించటం జరిగిందని, కమిటీ ఛైర్మన్, డైరెక్టర్లు కలిసి కట్టుగా దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షిస్తూ కమిటీకి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ ఛైర్మన్ తోట నర్సలింగం, డైరెక్టర్లు వనం వేణు, శెంకేసి అనిల్ కుమార్, ఈదుల లావణ్య, వడ్లకొండ జగన్నాథం, విలాసాగరం సంధ్య లు మాట్లాడుతూ తమను శ్రీ నాగేశ్వరస్వామి స్వామి దేవస్థానం (నాగమయ్య)కు ఎంపిక చేసిన మంత్రి కొండా సురేఖ మురళీధర్రావు, నాయకులు గోపాల నవీన్రాజ్, 41వ డివిజన్ కార్పొరేటర్ పోషాల పద్మ స్వామి గౌడ్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మంతెన సునీత, కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి జినుక రమేష్, మునుకుంట్ల చంద్రమౌళి(బాషా), మైనార్టీ నాయకులు బషీర్, కెంచ నరేష్, జినుక కుమారస్వామి, పాలకుర్తి సుమన్గౌడ్, సోమ అనిల్ తదితరులున్నారు.

## ఓసిత్రి కి వెళ్లే రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది

**రహదారి మీద నిలిపిన టిప్పర్లు కార్మికుల విధులకు ఇబ్బందులు**

**రహదారి గుంతలు బురుదా మయం**

**ఓసీ త్రి వాల్వో డ్రైవర్స్ యూనియన్ ప్రెసిడెంట్ మాచర్ల కనకయ్య**



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్13**

గణపురం మండలం పరశురాం పల్లి గ్రామంలో సింగరేణి ఓసి త్రీ లో పనిచేసే ప్రైవేట్ కార్మికులు వాల్వో డ్రైవర్స్ షావలు ఆపరేటర్స్ బ్లాస్టింగ్ హెల్పర్స్ మెకానిక్స్ ఓసి త్రీ కంపెనీలో పనిచేసే ఇతర కార్మికులు రోజు వారి పని నిమిత్తం ఓసి త్రీ గనిలోకి వెళ్లి రావాలి .ఇది రోజు నిత్యం జరిగే పని వస్తూపోతూ కార్మికులు ఎంతోమంది వాహనాలు (బైక్ )జారిపాడుతున్నారు కాళ్లు చేతులు విరుగుతున్నవి తలకు గాయాలు పట్టించుకోని సింగరేణి అధికారులు రోడ్డుపై భారీ వాహనాల (టిప్పర్లు) నిలపడం రాకపోకలకు ఇబందిగా మారాయి చెక్పోస్ట్ నుండి గనిలోకి వెళ్లే దారి ప్రమాదకరంగా బురుద మయం గుంతలు గుంతలలో పడి ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నది సింగరేణి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పెడచెవిన పెడుతున్నారు కావున ఈ పత్రిక ముఖంగా భూపాలపల్లి సింగరేణి జిఎం గారు స్పందించి భారీ వాహనాలకు ఒకరహదారి కార్మికులకు ఒకరహదారి ఏర్పాటు చేయాలని కార్మికులు పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాము.కార్మికులు వారి విధులకు శుక్రవారం నాడు వెళ్తున్న క్రమంలో బ్లాస్టింగ్ కార్మికుడు ఉదయం 8 గంటలకు రమేష్ (జూబ్లీనగర్ )కు జారీపాడి కంటే బొక్క విరిగింది. శుక్రవారం రాత్రి 10:30 వాల్వు డ్రైవర్ మాచర్ల రమేష్ (వెంకటేశ్వర్ల పల్లి )కార్మికుడికి యాక్సిడెంట్ అయి ఎంజీఎం దవాఖాన వరంగల్ లో చేర్పించారు ఈ ప్రమాదాలన్నీ రహదారులు సక్రమంగా లేక జరిగినవి.కావున ఇదే కొనసాగితే ఓసీ త్రి కార్మికులు విధులను బహిష్కరిస్తామని కనకయ్య హెచ్చరించారు.

## చేనేత కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్**

**కమలాపూర్, సెప్టెంబర్-13(ప్రజాజ్యోతి):**



దేశానికి రైతు, చేనేత కార్మికుడు రెండు కళ్ళులాంటివారని, రైతు ఎంత ముఖ్యమో చేనేత కార్మికుడూ అంతే ముఖ్యమని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ అన్నారు. శనివారం కమలాపూర్ మండల కేంద్రంలో జరిగిన చేనేత పారిశ్రామిక సహకార సంఘం 75వ వార్షిక మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇందిరమ్మ గృహాలు, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పంపిణీలో నిరుపేద చేనేత కార్మికులకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.చేనేత కార్మికులకు ప్రభుత్వం అందించాల్సిన అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌలీ శాఖ సహాయ సంచాలకుడు, అభివృద్ధి అధికారి, మేనేజర్ సామల దామోదర్, తాటిపాముల రాములు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన డిప్యూటీ డెమో అనిల్ కుమార్



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి):**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాలతో డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ నగరంలోని రంగశాయిపేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మాల వాడలోని అంగన్వాడి సెంటర్ మరియు ఉర్సు ప్రభుత్వ హాస్పిటల్ లను తనిఖీ చేశారు. అక్కడ నిర్వహిస్తున్న ఇమినైజేషన్ సెషన్స్ పర్యవేక్షించి సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగినది. ఇమినైజేషన్ వ్యాక్సిన్లు తీసుకోవడం వలన క్షయ, పోలియో, కామెర్లు, కంటసర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతము, మెదడువాపు, న్యుమోనియా, మీజిల్స్, రూబెల్లా, జ్వరము, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, తీవ్ర నీళ్ల విరోచనాలు, కడుపునొప్పి, అందత్వ నివారణ మొదలగు వ్యాధులు రాకుండా ఉంటాయని అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వచ్చువరకు, వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డలకు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చేయాలని కోరారు. ప్రజలు కూడా ఈ వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి తమ బిడ్డల ఆరోగ్యం కొరకు వైద్య ఆరోగ్యశాఖ అందించే వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ తమ పిల్లలకు ఇప్పించాలని తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో సాధారణంగా సీజనల్గా వచ్చే వ్యాధులు తీవ్రమైన నీళ్ల విరేచనాలు, బంక విరోచనాలు, రక్త విరోచనాలు, వామిటింగ్స్, జ్వరము వ్యాప్తి చెందుతాయి. వీటిని అరికట్టాలంటే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కలుషితం కాని ఆహారము, నీరు తీసుకోవాలని తెలిపినారు. ఎవరికైనా పై వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తల / ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించి వారి సలహా ప్రకారం ఓఆర్ఎస్ ప్యాకెట్స్ తో పాటు తగు చికిత్స తీసుకోవాలని తెలిపినారు.గర్భిణీ స్త్రీలు పిల్లలు తగు పౌష్టిక ఆహారము తీసుకొని రక్తహీనత లేకుండా ఉండాలని కోరినారు. రక్తహీనత ఉన్న వారు తాగు పరీక్షలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా తెలుసుకొని దానికి సరి అయిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతీక్ ,డిప్యూటీ డెమో అనిల్ కుమార్, హెడ్ నర్స్ భాగ్యలక్ష్మి, కమ్యూనిటీ ఆర్గనైజర్ సుజాత, ఆరోగ్య కార్యకర్తలు శారద, భాగ్యలక్ష్మి, విజయ, అంగన్వాడి కార్యకర్త జ్యోతి రాణి, ఆశ కార్యకర్తలు శారద ,అనిత, సుమిత్ర, అంగన్వాడి ఆయా మమత మొదలగువారు పాల్గొన్నారు.

## నకిలీ మందు పిచికారీతో ఎండిపోయిన 3 ఎకరాల వరిపొలం

**న్యాయం చేయాలని రైతుల డిమాండ్ రాస్తారోకో**

**నల్లబెల్లి/ సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):**



నకిలీ పురుగు మందులు అమ్మి పంట నష్టానికి కారణమైన ఫర్టిలైజర్ షాప్ యజమాని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కేంద్రంలోని ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి నిరసన తెలిపారు. మండలంలోని నందిగామకు చెందిన రైతు ఇస్లావత్ రాజ్ కుమార్ తన మూడు ఎకరాల వరి పొలంలో కలుపు నివారణకు మందు కొనుగోలు చేయడానికి స్థానిక ఖాజా మైనుద్దీన్ ఫర్టిలైజర్ దుకానానికి వెళ్లాడు. రైతు కోరిన 'నామిని గోల్డ్' కంపెనీ మందుకు బదులుగా, షాప్ యజమాని హైమద్ పాషా 'విన్ సూపర్' అనే మరో మందును బాగా పనిచేస్తుందని చెప్పి రూ.1700కు అంటగట్టాడు. రాజ్ కుమార్ ఆ మందును తన పొలంలో పిచికారీ చేయగా, వరి పంట ఎండిపోయింది. పంట నష్టపోయిన తర్వాత షాప్ యజమాని కంపెనీ ప్రతినిధులతో కలిసి రైతు ఇంటికి వచ్చి, నష్టపరిహారం ఇప్పిస్తామని చెప్పి, ఈ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని కోరాడు. అయితే, 20 రోజులు గడిచినా పరిహారంపై ఎలాంటి స్పందన లేకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు రాజ్ కుమార్ మాట్లాడుతూ, తన నష్టం మరే రైతుకు జరగకూడదని, నకిలీ మందులు విక్రయించే షాపు యజమానిపై అధికారులు చట్టరీత్యా విచారణ జరిపి చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకోలో విద్యార్థి సంఘం నాయకుడు బొట్ల నరేష్, బట్టు సాంబయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. ఈ నిరసన కారణంగా వాహనాల రాకపోకలకు కొంతసేపు అంతరాయం కలిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరారు. అనంతరం రైతు రాజకుమార్ తనకు నష్టం చేసిన ఖాజా మైనుద్దీన్ ఎరువుల షాపు యజమాని హైమద్ పై కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని నల్లబెల్లి ఎస్ఐ వి. గోవర్ధన్ కు ఫిర్యాదు అందజేశారు కేసు విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## నెక్కొండ సహకార సంఘం ఇన్‌చార్జిగా ఈగ వెంకటేశ్వర్లు

**నెక్కొండ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**



నెక్కొండ వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన ఇన్చార్జిగా వరంగల్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఈగ వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా సంఘంలో ఇన్చార్జి పదవి ఖాళీగా ఉండడంతో సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈగ వెంకటేశ్వర్లును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం ఆరు గంటలకు కార్యాలయానికి చేరుకున్న ఆయన, సిబ్బంది సమక్షంలో తన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రతి రైతుకు అవసరమైన రుణాలు, సబ్సిడీలను సకాలంలో అందించి, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడతామని హామీ ఇచ్చారు. అలాగే, సొసైటీలో ఉన్న పెండింగ్ పనులను వేగవంతం చేస్తామని, పారదర్శకమైన పాలన అందిస్తామని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. వెంకటేశ్వర్లు గతంలో వివిధ హోదాల్లో సమర్థవంతంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయన నాయకత్వంలో నెక్కొండ సహకార సంఘం మరింత పురోగమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులు కూడా ఆయన నియామకం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో సొసైటీ సిబ్బందితో పాటు, పలువురు రైతులు, నాయకులు పాల్గొన్నారు.

### చెంచుపల్లి గ్రామస్తులకు ప్రభుత్వ భూమిలో

# ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తా..

**పేద ప్రజల అభ్యున్నతే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యం..**

**చెంచుపల్లిలో రూ 143 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర**

**ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 13**

ఆధునిక యుగంలో అత్యంత దయానికంగా జీవిస్తున్న చెంచుపల్లె గ్రామస్తులకు ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ పథకాలు ప్రతి అరుగుడు దాక తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర చెంచుపల్లెలో చెంచులకు భరోసా కల్పించారు.కొత్తపల్లి గోరి మండలంలోని చెంచుపల్లి గ్రామానికి సౌకర్యం కలిపించే రహదారి నిర్మాణానికి ఐటీడీఏ సహకారంతో రూ.143 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జీఎస్సార్ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన 16 మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే అందజేశారు.భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం చెంచుపల్లి గ్రామస్తులకు ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. చెంచుపల్లి గ్రామంలో ఐటీడీఏ నిధులు రూ.143.19 లక్షలతో చెంచుపల్లి నుండి ఆర్ అండ్ బీ రోడ్డు రేగొండ మండల కేంద్రం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై, టెంకాయ కొట్టి అట్టి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన వేదికపై గ్రామానికి చెందిన మొత్తం 16 మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతి పథకం నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తానని అన్నారు. ప్రజల కోసం రూపొందించిన సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు అవుతూ, అర్హులందరికీ న్యాయం జరిగేలా అధికారులతో సమన్వయం చేస్తానన్నారు. చెంచుపల్లి గ్రామం ప్రభుత్వ భూమిలో చెంచుపల్లి గ్రామ అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కొత్త రేషన్ కార్డుల కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలను చెప్పులరిగేలా తిప్పించుకొని ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రచార ప్రభుత్వం ఏర్పడ్డాక పేదలకు రేషన్ కార్డులు ఇస్తుంటే, అది చూసి ఓర్చుకోలేక ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు మహిళల, పేదల సంక్షేమం గుర్తుకు రానివారు, అధికారం కోల్పోయాక మహిళలు పేదల సంక్షేమం గురించి సన్నాయి నొక్కులు నొక్కుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. చేతిలో చిల్లిగవ్వ లేకుండా గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలు తిరిగే పరిస్థితి లేకుండేదని, కానీ, అత్యవసర పరిస్థితుల్లో ఫ్రీగా బస్సు ఎక్కి తిరిగే పరిస్థితి ప్రస్తుతం మహిళలకు ప్రజా ప్రభుత్వం







కల్పించిందన్నారు. ఫ్రీ జర్నీ పథకమే కాకుండా, మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లీకేజీ రుణాలు అందజేస్తూ, ఆర్టీసీ బస్సులకు ఓనర్లను చేయడమే కాకుండా, పెట్రోల్ బంకులకు ఓనర్లను కూడా చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రుణాలను వృధా చేయకుండా, మంచిగా సద్వినియోగం చేసుకొని, అభివృద్ధి పథంలో స్వయం సహాయక సంఘాల నడుపు కోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కొత్తపల్లిగోరి, రేగొండ మండల ప్రజా ప్రతినిధులు, పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా చెంచుపల్లి గ్రామానికి కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించాలని ఎమ్మెల్యే గండ్రను కోరగా అన్ని సౌకర్యాలను కలిగించే చెప్పలేను ఆదర్శంగా తీర్చిదిద్దుతానాన్ని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఎమ్మెల్యే గండ్ర వెంట ఐటీడీఏ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కె నరేష్, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య,సూధనబొయిన ఓం ప్రకాష్, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుటోజు కృష్ణయ్య, ఆలయ చైర్మన్ ములకనూరు బిక్షపతి,కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పుల్లూరి బాబురావు, పున్నం రవి, టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి,వీరబ్రహ్మాం, మేకల బిక్షపతి, తోకల సురేందర్ రెడ్డి, మహమ్మద్ సాబీర్, గంగుల రమణారెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి, వావిలాల రమేష్, బండి మల్లయ్య,అల్లె దేవేందర్, నాగపురి శ్రీనివాస్, మొట్ట కిరణ్, నిమ్మల విజేందర్, చల్లగురువుల సుదర్శన్, ముద్దమల్ల రవి, మైస బిక్షపతి, పట్టెం శంకర్, కోయిల క్రాంతి, మాజీ సర్పంచ్లు బొజ్జం రవి, కట్ల చిన్ని, శంకరయ్య, నాంసాని రాంబాబు తదితర గ్రామాలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారికి జస్టిస్ కె. లక్ష్మణ్ ప్రత్యేక పూజలు

**హన్మకొండ, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):**



తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్ వరంగల్ మహానగరంలోని చారిత్రక భద్రకాళి దేవస్థానాన్ని సందర్శించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రామేశ్వరరావు, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు.తరువాత జస్టిస్ లక్ష్మణ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం అర్చకులు మహదాశీర్వచనం చేసి అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించి, ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా భద్రకాళి దేవస్థానం కార్యనిర్వహణాధికారి రామల సునీత మాట్లాడుతూ, జస్టిస్ లక్ష్మణ్ ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందకరమని తెలిపారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా న్యాయమూర్తి పట్టాభిరామా రావు, వరంగల్ జిల్లా న్యాయమూర్తి నిర్మలా గీతాంబ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**భీమదేవలపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):**

మండలంలోని మాణిక్యపూర్ గ్రామంలో వంగర పిహెచ్సి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. జ్వరాలతో బాధపడుతున్న వారికి మలేరియా, డెంగీ పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. శిబిరంలో వైద్యులు ప్రజలకు పలు సూచనలు చేస్తూ పరిసరాలను శు భ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని, ఎల్లప్పుడూ శుభ్రమైన నీరు తాగాలని, ఇంటి వంట ఆహారం తీసుకోవాలని సూచించారు. డెంగీ దోమ కాటుతో వచ్చే వ్యాధులు ప్రమాదకరమని, కాబట్టి దోమ కాటు నివారణ చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రహమాన్, డాక్టర్ రుబీనా, సూపర్వైజర్ మోహన్, ఏఎన్ఎం రఫత్, ఆశా కార్మికులు లక్ష్మి, భాగ్య పాల్గొన్నారు.

## టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ను కలిసిన రాజభద్రయ్య

**కార్పొరేషన్ పదవికై హామీ**

**హసన్ పర్తి, సెప్టెంబర్-13(ప్రజాజ్యోతి):**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్యకు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవికి అన్ని విధాల అర్హుడని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య శనివారం హైదరాబాద్ లోని మహేష్ కుమార్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు పూల బోకే అందించి,శాలువాతో సత్కరించి,తన బయోడాటాను అందించారు.ఈ సందర్భంగా రాజభద్రయ్య తనకు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇచ్చుటకు సహకరించాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి పార్టీ గెలుపు కొరకు కష్టపడి పని చేసిన రాజభద్రయ్య పేరు అదీష్టానం దృష్టిలో ఉందని, ఆయన పేరును సీఎం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లి రాజభద్రయ్య కు తప్పకుండ నామినేటెడ్ పదవి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంచాల దామోదర్, బొడ్డు ప్రసాద్, విష్ణు,యాకస్వామి, శ్రీనివాస్,బాబు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**హసన్ పర్తి, సెప్టెంబర్-13(ప్రజాజ్యోతి):**

హసన్ పర్తి మండలం సిద్దాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా గ్రామ కన్వీనర్ బండి అనుదీప్ తండ్రి బండి రవి మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఈరోజు జరిగిన ఆయన అంతిమయాత్రలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బండి రజని కుమార్, సొసైటీ వైస్ చైర్మన్ జయశంకర్ గోగుల, శ్రీనివాస్ రెడ్డి, కల్లె, బోయిన శివకుమార్, టిఆర్ఎస్వి కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ డాక్టర్ జెట్టి రాజేందర్, చీకటి రమేష్, బొక్క రమేష్, రవీందర్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.తదనంతరం బైరాన్‌పల్లి గ్రామంలో తోట భద్రయ్య దశదిన కార్యక్రమంలోనూ వీరంతా పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# జై భీమ్ యూత్ సొసైటీ అధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

**పరకాల సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) :**
పరకాల మండలంవెల్లంపల్లి గ్రామంలో జై భీమ్ యూత్ సొసైటీ అధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. క్యాంప్ లో భాగంగా యూత్ సొసైటీ అధ్యక్షులు బొట్ల అరుణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు తీవ్ర అనారోగ్యల భారిన పడి విష జ్వరాలు అధికం అవుతున్నందున ప్రవైట్ ఆసుపత్రి కి వెళ్లి వైద్యం చేయించుకోలేని వారి మేలు కోరి ప్రముఖ వైద్యులు, గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్.విశ్వంత్ రెడ్డి ఎండి జనరల్ %ಡ% డయాబెటిక్ ఫిజీషియన్ చే కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని ఉంచితగా అందించడం జరిగింది అని అన్నారు. క్యాంపులో ఉచిత కన్సల్టేషన్, రక్త పరీక్షలు మరియు ఉచిత మందుల పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. అలాగే డెంటల్ సంబంధిత వ్యాధులకు డాక్టర్. బాపురావు బీడీఎస్ఎండిఎస్ చే వైద్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ ఇంచార్జీలు కాకి శరత్ చంద్ర, మచ్చ చందర్, పెండేల అజయ్ , సలహాదారు కాకి సతీష్,



కార్యదర్శి బరిగెల విజేందర్, ఉపాధ్యక్షులు బరిగెల శ్రీను, కార్యవర్గ సభ్యులు మచ్చ టెనం, భవేష్ , సుమంత్, దుర్గప్రసాద్, పవన్ , స్టీఫెన్, రజినీకాంత్, బొట్ల రమ్య మరియు గ్రామ మాజీ సర్పంచ్ గంట సమ్మిరెడ్డి, ఉప సర్పంచ్ లతవిక్రమ్, గ్రామ పెద్దలు కేతపాక రవి , ఆశ వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది , గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెస్ క్లబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు

### చెస్ ఆడిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు






**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 61వ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్‌లో శనివారం చెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా చెస్ బోర్డు ముందు కూర్చొని ప్రత్యక్షంగా చెస్ ఆడుతూ, స్థానికులను ఆశ్చర్యపరిచారు.అనంతరం చెస్ క్లబ్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యేలు అభినందించారు. చెస్ క్లబ్ యజమాన్యం ఎమ్మెల్యేలను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెస్ వంటి ఆటలవైపు మొగ్గు చూపితే వారి భవిష్యత్తు దృఢంగా నిర్మాణమవుతుంది అని అభిప్రాయపడ్డారు.యువతలో ప్రాచీన మేధస్సు క్రీడ అయిన చెస్ పట్ల ఆసక్తి పెంచేందుకు, వారిలో వ్యూహాత్మక ఆలోచనా శక్తిని అభివృద్ధి చేసేందుకు ఈ క్లబ్ గొప్ప వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐనవోలు దేవస్థాన చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పిన్నింటి అనిల్ రావు, రమాకాంత్ రెడ్డి,పత్రీ భాను ప్రసాద్, చింతపట్ల నిఖిల్ రావు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, చెస్ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు...

# సొసైటీకి బకాయి పడ్డ డైరెక్టర్ల రద్దు

**దామెర, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):**
ప్రాథమిక సహకార సంఘాలకు బకాయిలు ఉన్న డైరెక్టర్, చైర్మన్ పదవులను రద్దు పరుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండలో కొనసాగుతున్న పెద్దాపూర్ (ఆత్మకూరు మండలం) సొసైటీ చైర్మన్ మరియు ఏడుగురు డైరెక్టర్లను వారి పదవులను రద్దు పరుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. బొల్లు రాజు చైర్మన్, అంబటి రాజస్వామి వైస్ చైర్మన్, మరియు డైరెక్టర్లు లక్కిడి శివరామయ్య, ఆవుల శ్రీనివాస్, పౌడాల మధుకర్, మాధారపు రతన్ కుమార్, గుండ చంద్రమోహన్, శనిగరం సంతోష్ లను వారి పదవుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డైరెక్టర్లు సొసైటీకి బాకీ ఉన్న నేపథ్యంలో వారు పదవులకు అనర్హులుగా గుర్తించి సొసైటీ చట్టం ప్రకారం రద్దు పరిచారు. ఈ మధ్యకాలంలో వారి



PROCEEDINGS OF THE DISTRICT COOPERATIVE OFFICER, HANUMAKONDA
Present: Dr.B.Sanjeeva Reddy, M.A., M.Phil, HDCM,
SCDR/District Cooperative Officer

Rc.No.410/2025-C Date: 10-09-2025

Sub: Cooperation Department – Hanumakonda District – PACS Ltd., Peddapur (V), Atmakur (M) – Expiry of the term of elected Managing Committees of PACSs/FSCS/FSCS – Appointment of Person-in-Charge Committee to PACSs/FSCS/FSCS under Section 32(7)(a) of TCS Act, 1964 – Expiry of term of appointed Person-in-Charge Committee – Not fit, not suitable and attraction of disqualification by Person-in-Charge Committee – Appointment of Official Person-in-Charge – Orders – Issued.

Read: 1. G.O.Rt.No.386, Agril.&Coopn. (Coop-II) Department, dated 14-08-2025.
2. CC&RCS, TG, Hyderabad Proceedings Rc.No.8719/2018-P-V, dt:14-8-2025.
3. Evaluation Report of the Field Officer, PACS,Peddapur Dated 19-08-2025.

***

Whereas, upon completion of term of appointed Person-in-Charge committees of PACSs/DCCBs and TGCAB the Government of Telangana vide reference 1st read above, has issued an order Under Section 131 of the Telangana Cooperative Societies Act, 1964 directing the Commissioner for Cooperation & Registrar of Cooperative Societies, Telangana, Hyderabad to extend the term of the present Person-in-Charge Committees of all PACSs/DCCBs and TGCAB to manage the affairs of all PACSs/DCCBs and TGCAB in the State Under Section 32 (7) (a) of the Telangana Cooperative Societies Act, 1964 till further order of the Government, subject to condition that the Outgoing Managing Committees who are deemed to be not fit and not suitable for running the affairs of the society and also who are performing poorly or where they attract disqualification at any level under the provisions of the Telangana Cooperative Societies Act, 1964 and the relevant Rules, the Registrar can appoint other person or persons to manage the affairs of the societies under Section 32 (7) (a) of the TCS, Act, 1964.

Accordingly, vide reference 2nd read above, the Commissioner for Cooperation and Registrar of Cooperative Societies, Telangana Hyderabad has directed the District Cooperative Officers to issue necessary orders for extending the term of the Person-in-Charge Committees in their jurisdiction to manage the affairs of the respective PACS Under Section 32 (7) (a) of Telangana Cooperative Societies Act, 1964 till further orders of Government.

Defaulters among Committee Members:

| Sl.No | Name of the MC Member | Default Type | Default Amount as on 31-07-2025 |
|---|---|---|---|
| 1 | Bollu Raju | SAO/LT | 2,33,338-00 |
| 2 | Ambati Rajaswamy | SAO/LT | 1,49,662-00 |
| 3 | Lakide Shivaramaiah | SAO/LT | 2,82,963-00 |
| 4 | Avula Srinivas | SAO/LT | 2,67,937-00 |
| 5 | Poudala Madhukar | SAO/LT | 2,41,012-00 |
| 6 | Madurapu Rathan Kumar | SAO/LT | 1,11,657-00 |
| 7 | Gunda Chandra Mohan | SAO/LT | 2,18,790-00 |
| 8 | Shanigaram Santhosh | SAO/LT | 2,03,014-00 |
| | Total | | 17,08,373-00 |

Whereas, in the reference 3rd read above, on examination of the functioning of PACS Ltd., Peddapur and its records, the defaulters list reveal that out of (13) Managing Committee Members (08) eight Managing Committee members are outstanding loan defaults totalling to Rs.17,08,373=00 (Rupees Seventeen lakh eight thousand eight hundred and seventy three only) as end of March, 2025. Therefore it is clearly shows that, they are will full defaulters. As per Section 21- A (1) (b) of the TCS Act, 1964, the (08) eight Managing Committee Members of the society are attracted for disqualification from Membership of the Managing Committee of the society. This list of defaulters

పదవులు పూర్తి అయిన నేపథ్యంలో ప్రభుత్వం వీరి పదవులను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో బాకీ ఉన్న సొసైటీ పాలక వర్గం జాబితా ప్రభుత్వం దృష్టికి వెళ్ళింది. అందులో సొసైటీలో డైరెక్టర్లుగా, చైర్మన్ లుగా కొనసాగుతున్న కొందరు పెద్ద మొత్తంలో బాకీ ఉండడంతో ప్రభుత్వం సొసైటీ చట్టం ప్రకారంగా వీరు అనర్హులుగా గుర్తిస్తూ వీరి పదవులను రద్దు పరిచింది. సహకార చట్టం నిబంధనల ప్రకారం తాను బకాయి పడ్డ వ్యక్తి సొసైటీ సభ్యుల నుండి బకాయిలు వసూలు చేయలేదని భావిస్తు ప్రభుత్వం అనర్హులుగా గుర్తించి వీరి పదవులను రద్దుపరిచింది. ఈ మేరకు డిసిఓ సంజీవ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

# గుడుంబా పట్టివేత



**శాయంపేట సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి:**
ప్రభుత్వ నిషేధిత గుడంబాను పట్టుకున్న పోలీసులు స్థానిక ఎస్సై పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం తన సిబ్బందితో కలిసి మండలంలోని పెద్దకోడేపాక గ్రామం నందు పెట్రోలింగ్ చేస్తుండగా అదే గ్రామానికి చెందిన పాలకుర్తి సారయ్య ఇంటి వద్ద గుడుంబా అమ్ముతున్నాడానే నమ్మదగిన సమాచారం రాగా వెంటనే తన ఇంటికి వెళ్లి చూడగా గుడుంబా అమ్ముతూ కనిపించగా వెంటనే పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. గుడుంబా అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రధమ బహుమతులు గెలుపొందిన విద్యార్థినిలు



**శాయంపేట సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి :**
2025 సంవత్సరం గాను హనుమకొండ జిల్లా ప్రాక్టీసింగ్ హైస్కూల్లో జిల్లా స్థాయి కళా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ ఉత్సవానికి వివిధ మండలాల నుండి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను అన్ని కలల్లో ప్రదర్శింపజేశారు.ఈ ప్రదర్శనలో పి ఎం ఎస్ ఆర్ ఐ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల కళాశాల పాఠశాల శాయంపేట భూపాల్ పల్లి విద్యార్థినిలు జిల్లాస్థాయిలో రెండు విభాగాల్లో 3 డి విజువల్ ఆర్ట్ ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ లో ప్రథమ బహుమతులు గెలుపొంది ,స్టేట్ లెవెల్ కి అర్హత పొందారు. 3 డి విజువల్ ఆర్ట్ లో బైపిసి సెకండ్ ఇయర్ చదువుతున్న శ్రీహిత, లాస్య, ఎంపికయ్యారు. ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ లో 9వ తరగతి చదువుతున్న శ్రీనిధి, మనిషా ఎంపికై తమ ప్రతిభను కనబరిచారు. ఎంపికైన విద్యార్థినిలను ఎంఈఓ బిక్షపతి మరియు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. విద్యార్థినిలకు గైడ్ చేసిన ఉపాధ్యాయురాలు ఉమారాణినీ తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

## సైబర్ మోసాలపై అవగాహన కల్పించిన సైబర్ క్రైమ్ విభాగం

**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 13:(ప్రజా జ్యోతి)**
తంగల్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో టీజీటిడబ్ల్యూఆర్డీసీ (మహిళా) కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రెండవ రోజు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సైబర్ క్రైమ్ విభాగం అధికారి శ్రీకాంత్ . ఈ సందర్భంగా గ్రామస్తులకు సైబర్ మోసాల వలలో చిక్కుకోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, సామాజిక మాధ్యమాల వినియోగంలో పాటించవలసిన భద్రతా చర్యల గురించి వివరించారు. రోజురోజుకీ పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, డిజిటల్ ఛీటింగ్‌లను గుర్తించడం, వాటికి సమయానుసారంగా స్పందించడం ఎంత ముఖ్యమో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వాణిశ్రీ, కళాశాల అధ్యాపకులు ఎల్. అనుష, ఎం. సంధ్యారాణి, సుమతి, శారీరక విద్యా బోధకులు పాల్గొన్నారు.